BHARATH SAMACHAR DIGITAL

19, నవంబర్ 2025, బుధవారం

భారత్ సమాచార్

‘ధరల స్థిరత్వం కేంద్ర బ్యాంకు ప్రధాన బాధ్యత’



భారత్ సమాచార్.నెట్, సంగారెడ్డి: ధర స్థిరత్వం ప్రధానంగా కేంద్ర బ్యాంకుల బాధ్యత అని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ అతిథ్య ఉపన్యాసంలో ఆయన ‘కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధి’, ‘సమస్యలను పరిష్కరించడం.. కేంద్ర బ్యాంకింగ్ భవిష్యత్తు’ అనే అంశాలపై మాట్లాడారు.

ద్రవ్యోల్బణం పేదలపై అతి పెద్ద పన్నుగా అభివర్ణించిన డాక్టర్ సుబ్బారావు.. తక్కువ, స్థిరమైన ద్రవ్యోల్బణాన్ని కొనసాగించడం ఆర్బీఐ ప్రధాన లక్ష్యమని వివరించారు. ద్రవ్యోల్బణ అంచనాలు స్వీయ-సంతృప్తిగా మారగలవు కాబట్టి, వాటిని కేంద్ర బ్యాంకులు చాలా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.

ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత అయినప్పటికీ, సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు పన్ను సర్దుబాట్లు లేదా సబ్సిడీలు వంటి ప్రభుత్వ ఆర్థిక జోక్యం కూడా అవసరమని డాక్టర్ సుబ్బారావు పేర్కొన్నారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, అల్లకల్లోల సమయాలలో విశ్వసనీయత, ప్రశాంతమైన నాయకత్వం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

© 2025 Bharath Samachar